
మార్కాపురం పాత బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పార్టీ నాయకులు


బేస్తవారిపేటలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ


చినారికట్లలో మహానేతకు నివాళులర్పిస్తున్న ఉడుముల, నాయకులు

మహాశయా నిను మరువం

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్రానికి రాజన్న చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని పార్టీ నేతలు పునరుద్ఘాటించారు.

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- మహానేత ఆశయాలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యేలు అన్నా, కేపీ పునరుద్ఘాటన
- మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు


మార్కాపురం: తూర్పువీధిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా, పార్టీ నాయకులు


కంభంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను మహానేత వైఎస్సార్ అభివృద్ధి పథంలో నడిపిన విషయం ప్రజలందరికీ సుపరిచితమేనని పేర్కొన్నారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, తూర్పువీధిలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, జెడ్పీటీసీ నారుబాపన్‌రెడ్డి, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు డాక్టర్ సిహెచ్ కనకదుర్గ, డి.హర్షిత, బుశ్శెట్టి నాగేశ్వరరావు, కొత్తకృష్ణ, మారంరెడ్డి పుష్పలత, షెక్షావలి, అమిరుల్లాఖాన్, రోజీలిడియా, క్శెట్టి నగేష్, కరీంబాషా, లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, నాయకులు గుంటక వెంకటరెడ్డి, గొలమారి శివారెడ్డి, కిట్టు, నాగిరెడ్డి, పోరుమామిళ్ల విజయలక్ష్మి, దుర్గ, నాలి రజనీ, చెన్నమ్మ, నాలి కొండయ్య, బొగ్గరపు శేషయ్య, కేవీ రెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగసుదీర్, రంగస్వామి గౌడ్, ముత్తారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జవ్వాజి రంగారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గజ్జలకొండ, యాచవరం, రాయవరం, చింతగుంట్ల, తిప్పాయపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు.

గజ్జలకొండలో వైఎస్సార్‌కు నివాళి

మార్కాపురం: మహానేత వైఎస్సార్ వర్ధంతిని మండలంలోని గజ్జలకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు ప్రగతి చక్రాలుగా డాక్టర్ వైఎస్సార్ పాలన సాగించారని, రాజన్న రాజ్యం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జమ్ములమూడి రమేష్, రిటైర్డ్ ఆర్మీ జవాన్ జముక్లమూడి మోజెస్, తమ్మినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం మార్కాపురంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ గౌస్ మొహిద్దీన్ 25 మంది పేదలకు అన్నదానం చేశారు.

■ **తర్లుపాడు:** తర్లుపాడులో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ పి.వరాలు, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, పార్టీ నాయకులు నివాళులర్పించారు. గ్రామాల్లో వైస్ ఎంపీపీ చెన్నకేశవరావు, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, బాలయ్య, రమణారెడ్డి, శిఖామణి, షాజహాన్‌అబ్దుల్, మీరయ్య, జాన్‌రత్నం, రామిరెడ్డి, తిరుమల బాలసుబ్బమ్మ, రమయయ్య, పెద్ద మస్తాన్, ఆంజనేయులు, ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రమేష్‌రెడ్డి, అంకయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు కొండారెడ్డి, కాశయ్య, మల్లారెడ్డి కోటిరెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

తెలుగు ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

తెలుగు ప్రజల గుండె చప్పుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమవారం రాత్రి చెన్నారెడ్డిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేశారు.

■ **కొనకనమిట్ల:** దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిచారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. సోమవారం మండలంలోని చినారికట్ల జంక్షన్‌లో పార్టీ నాయకులు ఉడుముల గురవారెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, నాయకులు సూరవరపు పెదవెంకటరెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కంది బాలవెంకటరెడ్డి, సర్పంచ్ అనురాధ వెలుగొండయ్య, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లి, మర్రిపాలెం, నాగిరెడ్డిపల్లి, మునగపాడు, తువ్వపాడు, వెంగళపల్లి, పాతపాడు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఘన నివాళులర్పించారు.

■ **పొదిలి రూరల్:** స్థానిక మార్కాపురం అడ్డరోడ్డు, విశ్వనాథపురం, పెద్ద బస్టాండ్, చినబస్టాండ్ సెంటర్లు, మండలంలోని ఈగలపాడు, మాదాలవారిపాలెం, కంభాలపాడు, నందిపాలెం, ఓబులక్కపల్లిలో వైఎస్సార్ విగ్రహాలకు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, అనికాళ్ల ఈశ్వర్‌రెడ్డి, గూడూరి వినోద్, ఫిరోజ్, నారాయణరెడ్డి, దారంయోగిరెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

కంభం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కందులాపురం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, సర్పంచులు బత్తుల తిరుపాలమ్మ(రజని), నరాల నాగార్జునరెడ్డి, రసూల్, ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఎంపీటీసీలు రఫీ, ఆనంద్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, హుస్సేన్‌బాషా, పెద్దకోటేశ్వరరావు, వరికుంట్ల సుబ్బారావు, పాపా రమణారెడ్డి, ఇర్ఫాన్, సురేష్, సూర్యప్రకాష్, కోట సుబ్బయ్య, రావూరి వెంకట రాజు చౌదరి, జగన్, బొల్లు రాములు, గురుమూర్తి, వినోద్, బాజిద్, జాకీర్, డాక్టర్ సద్దాం, చల్లా బాబు, హజరత్‌,సుందరయ్య, మాజీ సైనికులు పాండు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. కంభం కాపవీధిలో, హజరత్‌గూడెంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

■ **బేస్తవారిపేట:** వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బేస్తవారిపేట జంక్షన్, కొనపల్లె అడ్డరోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సంక్షేమ పాలనను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజా మీయా, మాజీ సైనికుల సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, ఎంపీటీసీ సభ్యుడు మల్లెల శేఖర్‌రెడ్డి, బ్రాహ్మణసేవా సంఘం జిల్లా నాయకుడు టీవీఎస్‌పీ శర్మ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.ఈశ్వరరెడ్డి, నాయకులు దగ్గుబాటి రంగయ్య, మాచర్ల వెంకటేశ్వరరెడ్డి, గంజి ప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

■ **కొమరోలు:** దివంగత సీఎం వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మేలును ఎవరూ మరువలేరని వైఎస్సార్ సీపీ నేత కామూరి రమణారెడ్డి పేర్కొన్నారు. కొమరోలులోని రాజన్న భోజనశాలలో దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి కామూరి రమణారెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, రామలక్ష్మి, గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు రామనారాయణరెడ్డి, అక్కి పుల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి, చల్లగొలుసుల ప్రసాద్ పాల్గొన్నారు.

■ **రాచర్ల:** రాచర్ల బస్టాండ్‌లోని వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, పార్టీ మండల అధ్యక్షుడు ఏలం మురళీకృష్ణ, రాచర్ల ఎంపీటీసీ చిట్టెం ఎలిశమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్.డాక్టర్ బాష, రామాపురం సొసైటీ అధ్యక్షుడు మదిరె శ్రీరంగారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బద్దెటి ప్రవీణ్‌కుమార్, చిట్టెం మార్క్, యల్లా రంగస్వామి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

■ **గిద్దలూరు రూరల్:** స్థానిక రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కె.పి.నాగార్జునరెడ్డి పార్టీ నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కడప లక్ష్మీ, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, వైస్ ఎంపీపీ నోబెల్, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, పులి రామకృష్ణారెడ్డి, డా.భూమా నరసింహారెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, బి.కృష్ణారెడ్డి, నంద్యాల పీరయ్య, పగడాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

■ **అర్థవీడు(బేస్తవారిపేట):** మండలంలోని అర్థవీడు, పాపినేనిపల్లె, బొల్లుపల్లె, వీరభద్రపురం, బోగోలు, నాగులవరం గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాగులవరంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్‌యాదవ్, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎ.కేశవరెడ్డి, బొగ్గు సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జి.రాజశేఖరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


గిద్దలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


దరిమడుగులో వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రంగారెడ్డి తదితరులు


చెన్నారెడ్డిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు, నాయకులు


పొదిలి పెదబస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, నాయకులు


రాచర్ల బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కేపీ నాగార్జునరెడ్డి


మార్కాపురంలో పేదలకు భోజనం పంపిణీ చేస్తున్న గౌస్ మొహిద్దీన్


గజ్జలకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి


తర్లుపాడులో వైఎస్సార్‌కు నివాళుర్పిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి


అర్థవీడు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కొమరోలులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కామూరి రమణారెడ్డి, ఎంపీపీ అమూల్య

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- పొలాల్లో నీటి నిల్వలను బయటకు పంపాలి
- రైతులకు వ్యవసాయాధికారుల సూచన

రాచర్ల: వాయుగుండం ప్రభాంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. రాచర్ల మండలంలోని గంగంపల్లె, సత్యవోలు గ్రామాల్లో కంది, కొర్ర, నువ్వులు, సజ్జ పంటలను గిద్దలూరు ఏడీఏ డి.బాలాజి నాయక్ పరిశీలించారు. ఆయన వెంట గిద్దలూరు సబ్ డివిజన్ సాంకేతిక అధికారి షేక్.మహబుబ్‌బాషా, ఏఓ షేక్.అబ్దుల్ రఫీక్, వ్యవసాయ విస్తరణాధికారి బి.సంపత్‌కుమార్ ఉన్నారు.

నారుమడుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

బేస్తవారిపేట: వరినాటుకు వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జీ గులికలు వరినారు మడుల్లో చల్లుకోవాలని వ్యవసాయాధికారి జక్కం మెర్సీ సూచించారు. సోమవారం మండలంలోని ఎంపీ చెరువు, బసినేపల్లె గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఆమె వెంట వీఏఏలు ఉన్నారు.

అర్థవీడు(బేస్తవారిపేట): మండలంలోని అర్థవీడు, దొనకొండ, పెద్ద కందుకూరు గ్రామాల్లో పత్తి, కంది, ఆముదం, వరి పంటలను ఏఓ షేక్ మహబూబ్ పరిశీలించారు. అధిక తేమ వలన మొక్కలు భూమి నుంచి పోషకాలు గ్రహించలేవని, మొక్కలు వడలిపోయి ఎండిపోతాయన్నారు. నివారణ చర్యలను సూచించారు. ఆయన వెంట ఏఈఓ, వీఏఏలు ఉన్నారు.

మార్కాపురం టౌన్: వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాలకు మార్కాపురం మండలంలో నీట మునిగిన పంట పొలాలను ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. పత్తి, మిరప, కూరగాయల పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. పొలాల్లో నీరు నిల్వ ఉంటే ఉరకెత్తే ప్రమాదం ఉందని, తక్షణమే నీటిని బయటకు పంపాలని సూచించారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలుచుట్టూ మట్టిని ఎగదోయాలని చెప్పారు. మిరప మొక్కలు తల వాల్చినట్లయితే పది గ్రాముల యూరియా లీటర్ నీటిలో కలిపి వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఓ రమేష్, చింతగుంట్ల, తిప్పాయపాలెం, భూపతిపల్లి, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది ఉన్నారు.


రాచర్ల : కంది పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని మల్లవరం, బుచ్చనపాలెం గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న సజ్జ, కంది పంటలను సోమవారం వ్యవసాయాధికారి ఎస్‌కే జైనులాబ్దిన్ పరిశీలించారు. మండలంలో కంది 10,500 ఎకరాలు, సజ్జ 950 ఎకరాల్లో సాగు చేశారని, వర్షాల వల్ల ఎటువంటి నష్టం జరగలేదని చెప్పారు. గత రెండు రోజుల్లో 100.6 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

నేలకొరిగిన అరటి తోటలు

గిద్దలూరు రూరల్: ఈదురుగాలులతో కూడిన వర్షానికి గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామంలో 10 ఎకరాల అరటి తోటలు నేలకొరిగాయి. ఎనిమిది మంది రైతులకు చెందిన తోటలు దెబ్బతినగా సోమవారం స్థానిక ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. నష్టం అంచనాను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

సంక్షిప్తంగా

సగిలేరు వాగు పరిశీలన

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధిలోని కొండపేట వద్ద సగిలేరు వాగును కమిషనర్ డి.వెంకటదాసు సోమవారం పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని పలు వీధులు జలమయమయ్యాయి. ప్రధానంగా సగిలేరు ఉధృతి కారణంగా శ్రీనివాస థియేటర్, పాతాళనాగేశ్వరస్వామి ఆలయం సమీపంలో ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉండటంతో కమిషనర్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. కొండపేట సమీపంలో జగనన్న కాలనీ నీట మునగకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వలి, వీఆర్‌ఓ స్వర్ణలతారెడ్డి, టీపీఓ రాజారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మార్కాపురం రూరల్: మండలంలోని తిప్పాయపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న మర్రి చిన్నకోటయ్య(68)ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కంభం మండలం జంగంగుంట్ల గ్రామానికి చెందిన చిన్న కోటయ్య నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జీజీహెచ్‌కు తరలించారు. మార్కాపురం రూరల్ ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన కోటయ్య

నూతన తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్ భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

కొమరోలు: నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన భాగ్యలక్ష్మిని వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య కొద్దిసేపు చర్చించారు. అనంతరం తహసీల్దార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, రామలక్ష్మి, సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు రామనారాయణరెడ్డి, అక్కి పుల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి, చల్లగొలుసుల ప్రసాద్ పాల్గొన్నారు.

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

కంభం: వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై వెళ్లే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కంభం ఎస్సై బి.నరసింహారావు సూచించారు. సోమవారం లింగాపురం గ్రామానికి చెందిన రామిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి ద్విచక్ర వాహనం గుండ్లకమ్మ బ్రిడ్జిపై నుంచి వాగులో పడింది. స్థానికుల సహకారంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు వాహనాన్ని బయటకు తీశారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కార్యదర్శి స్వప్న, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విడివిడిగా పవన్ జన్మదిన వేడుకలు

- జనసేనలో విభేదాలు బహిర్గతం

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో సోమవారం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను వేరువేరుగా నిర్వహించారు. పార్టీలో నాయకులైన ఇమ్మడి కాశీనాథ్ తన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, పాత బస్టాండ్‌లో మరో నేత సాధిక్ పార్టీ అభిమానులు, కార్యకర్తలకు అల్పాహారం అందించారు. రెండు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. రెండు వర్గాల వారు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో జనసేన నేతల మధ్య విబేధాలు బహిర్గతమయ్యాయని ఆ పార్టీ కార్యకర్తలే వ్యాఖ్యానిస్తున్నారు.